తాగునీటి ఎద్దడి ఉండొద్దు

నవతెలంగాణ-ఎడపల్లి

తాగునీటి సమస్యలు రాకుండా గ్రామపంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని ఎడపల్లి మండల ప్రత్యేక అధికారిణి నందకుమారి అన్నారు. మండలంలోని ఎమ్మెస్‌ఫారం, ధర్మారం గ్రామాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీలకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపాలకృష్ణతో కలిసి మాట్లాడారు. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు ఆదేశాల మేరకు నీటి సమస్యలపై ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టి తాగునీటి కొరత లేకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సెక్రటరీలకు నీటి ఎద్దడి ఉంటే గ్రామాల్లో ఉన్న వ్యవసాయ బోరుబావులను అగ్రిమెంట్ చేసుకుని గ్రామ అవసరాలు తీర్చే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలని వారు గ్రామపంచాయతీ కార్యదర్శులను కోరారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏఈ గబ్బర్‌సింగ్, గ్రామపంచాయతీ కార్యదర్శులు పద్మావతి, కారోబార్లు కృష్ణ, వెంకట్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి



నవతెలంగాణ-లింగంపేట్

విద్యుత్ షాక్‌తో రైతు మృతిచెందాడు. ఈ ఘటన మండలంలోని ముస్తాపూర్ తాండకు చెందిన కేతావత్ కిషన్ (38) అనే గిరిజన రైతు ఆదివారం సాయంత్రం విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్లు తాండవాసులు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి.. కిషన్ తన వ్యవసాయ బోరు మోటర్ వద్ద పశువుల మేత కోసం గడ్డి కోస్తుండగా కొడవలికి విద్యుత్ వైర్ తగిలి షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య అంజి, ఇద్దరు కుమారులు వినోద్, విజయ్ ఉన్నారు. విద్యుత్ షాక్ తగిలి ఇంటికి పెద్ద దిక్కు మృతి చెందడంతో కుటుంబంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. వారి రోదనలు మిన్నంటాయి.

ములాఖత్..?

ధరణి ఆపరేటర్లతో నెట్ సెంటర్ నిర్వాహకుల కుమ్మక్కు

- మిగతా వారు చేస్తే రిజెక్ట్..

నవతెలంగాణ-భిక్కనూర్



వ్యవసాయ భూముల రికార్డులు ధరణి పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లలో నమోదు చేసి పట్టా పాస్ బుక్కులను రైతులకు ఇబ్బందులు లేకుండా సరైన సమయంలో సులభతరం చేయడానికి గత బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చింది. రెవెన్యూ రికార్డులు మొత్తం ధరణిలో నమోదు చేసింది. అప్పటినుంచి రైతులకు భూముల రికార్డుల నమోదు, అమ్మకం కొనుగోలు, పౌతి వంటి వివరాలు ధరణిలో దరఖాస్తు చేసుకొని రెవెన్యూ కార్యాలయంలో స్లాట్ బుక్ చేసుకొని.. ఆ తేదీనాడు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. గతంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో వ్యవసాయ భూముల రికార్డులు రిజిస్ట్రేషన్ చేసుకునేవారు. రైతులకు అందుబాటులో ఉండే విధంగా మండల రెవెన్యూ కార్యాలయంలోని రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా ప్రత్యేక ధరణి రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేసి రైతులకు సులభతరం చేసింది. ఎలాంటి అవినీతికి పాల్పడకుండా ఎవరికీ డబ్బులు ఇవ్వకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని పనులు సులభతరం చేసుకోవడానికి ధరణి పోర్టల్‌ను తీసుకువచ్చినట్లు గత ప్రభుత్వం తెలియజేసింది.

లంచాలు, అవినీతి, అక్రమాలు ప్రభుత్వ కార్యాలయాలలో జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని కొత్త ప్రయత్నాలు చేసినా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో బ్రోకర్లు, కొందరు ప్రభుత్వ సిబ్బంది, ఆన్‌లైన్ దరఖాస్తు చేసే ఇంటర్నెట్ సెంటర్ నిర్వాహకులు, కొందరు మీసేవ ఆపరేటర్లు రెవెన్యూ కార్యాలయాలలో మధ్యవర్తిత్వం చేస్తూ అధికారులతో మాట్లాడి ఎంతో కొంత ఇచ్చి మీ పని చేసి పెడతామని డబ్బులు తీసుకుంటున్నారు. బ్రోకర్లు, మధ్యవర్తిత్వం చేస్తున్న వ్యక్తులు తీసుకున్న డబ్బులు అధికారుల పేరు చెప్పి తీసుకుంటారా..? లేదా అధికారులు చెప్తే తీసుకుంటారా..? తీసుకున్న డబ్బులు రెవెన్యూ కార్యాలయాలలో ఎవరెవరికి అందుతున్నాయి ఆరా తీయాల్సి ఉంది.

కామారెడ్డి జిల్లాలో కొన్ని మండలాలలో ధరణి పోర్టల్‌లో వ్యవసాయ రికార్డులు దరఖాస్తు చేసుకున్న తర్వాత రెవెన్యూ కార్యాలయాలలో కొందరు సిబ్బందికి, ధరణి ఆపరేటర్లకు డబ్బులు చెల్లిస్తేనే పనులు జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు రెవెన్యూ అధికారులు చెప్పిన ఇంటర్నెట్ సెంటర్లలో మాత్రమే దరఖాస్తు చేసుకుని వస్తే ధరణి నమోదులో పట్టా పాస్ పుస్తకాల వివరాలు నమోదు చేస్తున్నారని, రైతులు వారికి నచ్చిన వారి వద్ద ఆన్ లైన్ చేసుకొని వస్తే రిజెక్టు చేస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. రెవెన్యూ అధికారులు కొందరు ఇంటర్నెట్ సెంటర్ల నిర్వాహకులతో ములాఖత్ అవుతున్నారని మరికొన్ని కార్యాలయాలలో ధరణి ఆపరేటర్లతో ములాఖత్ చేసుకొని వారికి నచ్చిన విధంగా ధరణిలో మార్పులు చేస్తూ రికార్డులను తారుమారు చేస్తున్నారని సమాచారం.

వ్యవసాయ రికార్డులను ఏమి చేయాలన్నా రెవెన్యూ అధికారులు, ధరణి ఆపరేటర్ల చేతిలో ఉంటుంది. రెవెన్యూ కార్యాలయంలో ధరణి దోపిడీ రెవెన్యూ అధికారులకు తెలిసి జరుగుతుందా తెలియకుండా తెర వెనుక కొందరు రెవెన్యూ సిబ్బంది దోపిడీకి పాల్పడుతున్నారా అధికారులు పర్యవేక్షించాల్సి ఉంది. వాస్తవానికి తమ ఇష్టం వచ్చిన చోట ధరణి ఆన్‌లైన్ నమోదు చేసుకుని రెవెన్యూ కార్యాలయంలోని ధరణిని వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. మండల కార్యాలయం నుంచి మొదలుకొని జిల్లా కార్యాలయం వరకు ధరణి దోపిడీ ఇష్టానుసారంగా సాగుతున్నట్లు సమాచారం. కొందరు ఇంటర్నెట్ నిర్వాహకులు తాము అడిగినంత డబ్బులు చెల్లిస్తే మీ వ్యవసాయ భూముల రికార్డులు పట్టాపాస్ పుస్తకాలలో నమోదు చేసి ఇస్తామని అందిన కాడికి దండుకుంటున్నారు.

రెవెన్యూ కార్యాలయం డాటా రెవెన్యూ కార్యాలయాలలోనే ఉండాలి కానీ బయట ఉండే కొన్ని ఇంటర్నెట్ సెంటర్లలో కొన్ని రెవెన్యూ కార్యాలయాలకు సంబంధించిన డాటా ఉండడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. కొన్ని ఇంటర్నెట్ సెంటర్లలో పూర్తి రెవెన్యూ డాటా ఉన్నట్లు సమాచారం. డాటా మొత్తం రెవెన్యూ కార్యాలయ సిబ్బంది ఇస్తున్నారా..? తమ ఇష్టానుసారంగా రెవెన్యూ డాటాను బయటి వ్యక్తులకు ఏ విధంగా ఇచ్చారని పలువురు అనుమానిస్తున్నారు. కొందరు ధరణి ఆపరేటర్లు, ఇంటర్నెట్ సెంటర్ నిర్వాహకులు మండలాలలో ములాకత్ అవుతూ తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వారిపై రెవెన్యూ అధికారులు, జిల్లా అధికారులు స్పందించి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, రెవెన్యూ కార్యాలయాలలో అధికారులకు తెలియకుండా కొందరు రెవెన్యూ సిబ్బంది దోపిడీకి పాల్పడుతున్న వారిపై నిఘా ఏర్పాటు చేసి అవినీతి లేని రెవెన్యూ కార్యాలయాలుగా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయదారులు, ప్రజలు కోరుచున్నారు.

ధరణి రిజిస్ట్రేషన్ దోపిడీని అరికట్టాలి

ధరణి రిజిస్ట్రేషన్లలో రెవెన్యూ కార్యాలయాలలో కొందరు అధికారులు దోపిడీకి పాల్పడుతున్నారు. రిజిస్ట్రేషన్‌ల కోసం రెవెన్యూ కార్యాలయానికి వెళితే డబ్బులు చెల్లిస్తేనే రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని తెలిసింది. రెవెన్యూ ధరణి రిజిస్ట్రేషన్లలో బ్రోకర్ల దందా ఎక్కువగా ఉంది. అధికారులు స్పందించి మధ్యవర్తిత్వం చేస్తున్న బ్రోకర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి. అధికారులకు తెలియకుండా దోపిడీకి పాల్పడుతున్న కొందరు రెవెన్యూ సిబ్బందిపై నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలి.

- సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్

ఆగమవుతున్న పంచాయతీ పాలన

- సతమతమవుతున్న పంచాయతీ ప్రత్యేక అధికారులు
- గ్రామ పాలనతో సంబంధం లేని శాఖల అధికారులు
- ఇటు మాతృశాఖకు అటు అదనపు బాధ్యతలకు న్యాయం చేయలేని వైనం
- సవాల్‌గా నీటి ఎద్దడి



నవతెలంగాణ-నిజాంసాగర్

గ్రామ పంచాయతీల పాలకవర్గల పదవి కాలం రెండు నెలల క్రితం ముగియగా ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేకపోవడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. మండలంలో మొత్తం 27 గ్రామ పంచాయతీలుండగా మొత్తంగా పదిమంది గెజిటెడ్ అధికారులకు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు కేటాయించారు. ఈ అధికారులందరూ కూడా వివిధ ప్రభుత్వ శాఖల్లో కీలకమైన అధికారులే. దీంతో అటు మాతృ శాఖకు ఇటు పంచాయతీల విధులు నిర్వర్తిస్తూ సమన్యాయం చేయాల్సి ఉంటుంది. కానీ శాఖ పరమైన పనులతో ఒత్తిడిని ఎదుర్కొంటున్న వీరికి పంచాయతీల అదనపు బాధ్యతలు అప్పగించడంపై ఒత్తిడి ఎదుర్కొంటున్నారు. చాలామంది ప్రత్యేక అధికారులు మండలంలో ఇన్చార్జిగానే ఉన్నారు. వీరు వేరే మండలంలో వారి బాధ్యత నెరవేర్చి తిరిగి నిజాంసాగర్ మండలంలో శాఖపరమైన బాధ్యతలు చేపడుతూ.. తిరిగి పంచాయతీ అధికారుల బాధ్యత సైతం నెరవేర్చాల్సి ఉంటుంది. ఒక్కొక్కరికి రెండు నుంచి మూడు వరకు పంచాయతీల బాధ్యతలు అప్పజెప్పారు ఇన్ని శాఖ పరమైన పనులలో పంచాయతీలలో సరైన పాలన జరగడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే మండలంలోని చాలా గ్రామాలలో ఉపాధి హామీ పనులలో నిర్లక్ష్యం, మొక్కల పెంపకంలో కూడా అశ్రద్ధ, నీటి ఎద్దడి సైతం ఉంది.

గ్రామపంచాయతీ కార్యదర్శులు కూడా సమయపాలనలో నిర్లక్ష్యంగా వహిస్తున్నారని గ్రామాల్లో గ్రామపంచాయతీలో ఉదయం ప్రజలకు అందుబాటులో ఉండవలసిన అధికారులు కూడా సమయానికి ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో ప్రజలు నానా తిప్పలు పడుతున్నారు. మండలంలోని ప్రజలు ఏదైనా అవసరం ఉండి అధికారుల దగ్గరికి వెళ్తే వారు ప్రత్యేక అధికారుల బాధ్యతపరంగా వేరే వేరే గ్రామాలకు వెళ్తున్నారు. దీనివలన ప్రజలకు వారి పనులు కాకపోవడం వలన రోజువారీగా మండలం చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బందులు గురవుతున్నారు. ఈ ప్రభుత్వం అయినా మండలానికి ఇన్చార్జ్ అధికారులు గాక పర్మినెంట్ అధికారులను నియమిస్తుందో లేదో వేచి చూడాల్సిందేనని ప్రజల్లో అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన వ్యక్తి మద్యానికి బానిసై క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకున్నట్లు కామారెడ్డి పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని సిరిసిల్ల రోడ్డులో నివాసం ఉండే చింతల రాజు (36) అనే వ్యక్తికి 2012వ సంవత్సరంలో ఎల్లారెడ్డిపల్లికి చెందిన రేణుకతో వివాహం జరిగింది. వారికి ఒక కూతురు, ఒక కుమారుడు ఉన్నారు. రాజు స్వీట్లు తయారు చేసి అమ్ముకుని జీవనాన్ని సాగించేవాడు. కల్లు, మద్యానికి బానిస కావడంతో భార్య రేణుక 03.04.2024న తన పిల్లలను తీసుకొని వారి సొంత గ్రామమైన ఎల్లారెడ్డిపల్లికి వెళ్ళింది. తేదీ 6.4.2024న రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో చింతల రాజు తన ఇంటిలో ఉరేసుకోగా.. అతని తల్లి చింతల నాగమణి గమనించి వెంటనే ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించేసరికి అప్పటికే అతడు చనిపోయాడు. తన కొడుకు చింతల రాజు అతిగా మద్యానికి, కల్లుకు బానిసై క్షణికావేశంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తల్లి చింతల నాగమణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ఇఫ్తార్ విందు



నాగిరెడ్డిపేట్ : ఇఫ్తార్‌విందులో పాల్గొన్న ముస్లింలు..

నవతెలంగాణ-బోధన్/నాగిరెడ్డిపేట్/కమ్మర్‌పల్లి

రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని శనివారం సాలూరా మండల కేంద్రంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు సింగడి పాండు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన రంజాన్ పండగను పురస్కరించుకుని ముస్లిం సోదరుల రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ గైని గంగాధర్, రామకృష్ణ, కృష్ణయాదవ్, మహిళ నాయకులు అరుణజ్యోతి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట్ : మండల కేంద్రంలో గల జామా మసీదులో ఆదివారం మాజీ సర్పంచ్ విట్టల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ విట్టల్‌రెడ్డి ముస్లిం సోదరులకు ఉపవాస దీక్షను విరమింపజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, వాసురెడ్డి, డ్యూటీ కిష్టయ్య, సుధాకర్, శేఖర్, నారాయణరెడ్డి, నరసింహారెడ్డి, మన్నకటితో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ముస్లిం సోదరులకు ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి వేణుగోపాల్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పడిగేల ప్రవీణ్, రేవతి గంగాధర్, గోపిడి లింగారెడ్డి, ఏనుగు మనోహర్, మేకల క్రాంతి, తెడ్డు రమేష్, శ్రీధర్, సంతోష్, పెద్ది సృజన్, శ్రీనివాస్, మహేందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



కమ్మర్‌పల్లిలో..

ఉపాధికి ఎండ దెబ్బ

- పని ప్రదేశాల్లో వసతులు కొరత
- నిలువ నీడ కరువు

నవతెలంగాణ-లింగంపేట్



ఎండలో పనిచేస్తున్న ఉపాధి కూలీలు

వలసలను నివారించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అందులో భాగంగా నిరుపేదలకు ఉపాధి కల్పిస్తోంది. అయితే పని చేసేందుకు వెళ్తున్న కూలీలకు వసతులు కొరవడటంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 526 గ్రామ పంచాయతీల పరిధిలో 2,50,210 జాబ్ కార్డులున్నాయి. ఇందులో 1,86,448 మంది కూలీ పనిచేస్తున్నారు. ఏప్రిల్ మాసంలో 78,900 మంది కూలీలు పని ప్రదేశాలకు వెళ్లాల్సి ఉండగా.. ప్రస్తుతం ఏప్రిల్ మొదటి వారంలో 42,095 మంది కూలీలు పనిచేస్తున్నారు.

ఉపాధిహామీలో భాగంగా పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశాల్లో నిలువ నీడ కరువైంది ఎర్రటి ఎండలో పనిచేయడంతో తీవ్ర అవస్థలకు గురవుతున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పని ప్రదేశాల్లో ప్రతి కూలీకి నీడ కల్పించాల్సి ఉంది. గతంలో కూలీలకు టెంట్లు ఏర్పాటు చేసి నీడ కల్పించేవారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కడ కూలీలకు నీడ కల్పించిన దాఖలాలు లేవు. కూలీలు ఎండను తట్టుకోలేక దూర ప్రాంతాల్లో ఉన్న చెట్ల వద్దకు వెళ్లి సేద తీర్చుకోవలసిన దుస్థితి నెలకొంది. అదే విధంగా ప్రతికూలీకి తాగునీరు అందించాల్సి ఉండగా.. తాగునీరు లేక ఎండకు తల్లడిల్లిపోతున్నారు. అలాగే పని ప్రదేశాల్లో అనుకోకుండా దెబ్బలు తగిలి గాయాలైతే మెడికల్ కిట్టు ఉండాల్సి ఉండగా.. మెడికల్ కిట్స్‌ను అందుబాటులో ఉంచడం లేదు.

దీంతో ప్రైవేట్ ఆసుపత్రిలో వెళ్లాల్సి వస్తుంది. అంతేకాకుండా పని జరిగే ప్రదేశాల్లో బోరు మోటార్ల వద్దకు వెళ్లి నీళ్లు తాగుతున్నారు. ప్రభుత్వం ప్రతికూలీకి వసతులు కల్పించాలని చట్టంలో ఉన్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదు.

ఏప్రిల్ మాసంలో ప్రతి కూలీకి రూ.300 కొలత ప్రకారం చెల్లించాల్సి ఉంది. పని ప్రదేశంలోకి కూలీలు ముందుకు రాకపోవడంతో ఉపాధి హామీ చట్టం నత్తనడకన కొనసాగుతోంది. 2023-24 సంవత్సరానికి గానూ ప్రతి గ్రామపంచాయతీ నుంచి 150 మంది కూలీలకు పని కల్పించాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం రోజురోజుకు ఎండలు తీవ్రం కావడంతో జిల్లాలో 42 డిగ్రీల ఎండ తీవ్రంగా ఉండడం వలన కూలీలు ఉపాధి పనుల పట్ల ఆసక్తి చూపడం లేదు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించుకుందాం

- ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్



మాట్లాడుతున్న ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-తాడ్వాయి

జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పిలుపునిచ్చారు. తాడ్వాయి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందిన బీబీ పాటిల్ 10 సంవత్సరాల పాటు పదవిని అనుభవించి పార్టీని విడిచి వెళ్లిపోయాడని విమర్శించారు. ఆయన ఉన్న సమయంలో జహీరాబాద్ నియోజకవర్గాన్ని ఎన్నడూ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. తన సొంత వ్యాపారాలు చేసుకోవడం కోసమే బీఆర్ఎస్ పార్టీని ఉపయోగించుకున్నాడని మండిపడ్డారు. ఇలాంటి బీబీ పాటిల్‌కు గట్టి గుణపాఠం చెప్పాలని కోరారు. మరో అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయబోతున్న సురేష్ షెట్కార్ గతంలో ఎంపీగా ఉన్న సమయంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. ఆయన మరోసారి కాంగ్రెస్ పార్టీ టికెట్ తెచ్చుకొని ప్రజలను మోసం చేయడానికి వస్తున్నాడన్నారు. ఇలాంటి అభ్యర్థులను నియోజకవర్గం నుంచి దూరంగా ఉండాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే జనార్ధన్‌గౌడ్ మాట్లాడుతూ.. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ మెజారిటీ వచ్చేలా ప్రజలు కృషి చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు. బీబీ పాటిల్ అవకాశవాద రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. అలాంటి వ్యక్తికి గట్టి గుణపాఠమే చెప్పాలన్నారు. ఎంపీగా ఉన్న సమయంలో ఒక్కసారి అయినా ఎల్లారెడ్డి నియోజకవర్గానికి వచ్చారా? అని ప్రశ్నించారు. అలాంటివాడు మరోసారి ఎన్నికల్లో ఎలా పోటీ చేస్తారని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పులగం సాయిరెడ్డి, నల్లవెల్లి కపిల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నర్సింలు, నారాయణ, కొండ హనుమాండ్లు, కృష్ణమూర్తి, రామ్‌రెడ్డి, వెంకట్ రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డిపేట అడవిలో ఎలుగుబంటి మృతి

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రెడ్డిపేట అడవిలో ఎలుగుబంటు మృతిచెందిన ఘటన ఆలస్యంగా ఆదివారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రెడ్డిపేట్ అటవీ ప్రాంతమైన నందిబండ ఏరియాలో కోటిలింగాల వద్ద ఎలుగుబంటు గత నెల రెండు నెలల క్రితం మృతి చెందిన ఆనవాళ్లు ఉన్నాయి. కాగా ఎలుగుబంటి ఆహారం, నీరు దొరకక మృతి చెందిందా? ఎవరైనా చంపారా? అనేది తెలియవలసి ఉంది. గత నెల రెండు నెలల నుంచి మృతి చెందిన ఎలుగుబంటు ఆనవాలు ఉన్నా.. ఫారెస్ట్ అధికారులు గుర్తించకపోవడం గమనార్హం. వేసవిలో అటవీ జంతువులకు నీరు అందించవలసిన బాధ్యత అటవీ అధికారులపై ఉన్నా.. నిధులు మంజూరు కాకపోవడంతో నీటిని అందించకపోవడంతో గ్రామ పొలిమేరలకు రావడం వంటి సమస్య, రావడంతో గ్రామాల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి, అటవీ జంతువులను సంరక్షించాలని, గ్రామాలకు రాకుండా నీటితోపాటు ఆహారాన్ని అందించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



ప్రమాదవశాత్తు చెరువులో పడి ఇద్దరు స్నేహితులు మృతి

- సాలూర క్యాంప్‌లో విషాదఛాయలు

నవతెలంగాణ-బోధన్



ప్రమాదవశాత్తు చెరువులో పడి ఇద్దరు స్నేహితులు మృతిచెందారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా సాలూర మండలంలోని కుమ్మన్‌పల్లి గ్రామం సమీపంలో గల చెరువులో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది.

వివరాలు మెయిన్‌లో..

కవితా పండుగలో కామారెడ్డి వాసికి ప్రశంసపత్రం

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా వాసి ఉమా శేషారావు వైద్య కవిత పండుగలో పాల్గొని ప్రశంస పత్రాన్ని ఆదివారం అందుకున్నట్లు ఆయన తెలిపారు. మహతీ సాహితీ కవి సంగమం కరీంనగర్ వారు ఏప్రిల్ ఒకటి నుండి 6 వరకు నిర్వహించిన కవిత పండుగలో పాల్గొన్నారు. తెలుగు సాహిత్య సేవలో తరిస్తున్న కామారెడ్డి పురపాలక సంఘం 11 వ వార్డు కు చెందిన ఉమాశేషారావు వైద్యను అభినందిస్తూ ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్.ఆడి గొప్పుల సదయ్య ఐ.ఎస్.ఓ కల్గిన ప్రశంసా పత్రాన్ని అందించి అభినందనలు అందించారు.

సత్యసాయి పల్లకి సేవ


ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని దుబ్బాక గ్రామంలో ఆదివారం జిల్లా సత్యసాయి సమితి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా, మండల స్థాయి సమితి సభ్యులు దుబ్బాక గ్రామంలో సత్యసాయి పల్లకిసేవ కార్యక్రమం నిర్వహించి, గ్రామంలోని ప్రధాన వీధుల్లో పల్లకి ఊరేగింపు చేశారు. అనంతరం జిల్లా ఆధ్యాత్మిక కో ఆర్డినేటర్లు ఈశ్వర్, సుకుమా సాయిరామ్ మానవ జీవిత లక్ష్యంపై భక్తులకు వివరించారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల అధ్యక్షుడు డా, కె శ్రీనివాస్, గ్రామ సేవామహా యజ్ఞం స్టేట్ కో ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, జిల్లా బాలవికాస్ ఇన్చార్జి మంజుల, మండల సాయి సేవ సమితి అధ్యక్షుడు చిలుక శంకర్ సాయిరామ్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామ విగ్రహ ప్రతిష్టాపనకు ఎమ్మెల్యేకు ఆహ్వానం


ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామ చంద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు ఆలయ నిర్మాణ కమిటీ బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఆదివారం ఆహ్వానం పత్రికను అందించారు. ఈనెల 11న గురువారం నుండి 13వ తేదీ శనివారం వరకు నిర్వహించే కార్యక్రమాలకు హాజరుకావాలని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో విగ్రహ, యంత్ర, ధ్వజ, శిఖర ప్రతిష్ఠ మహోత్సవములకు భక్తులందరూ హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో కరిపే మల్లేష్, గంగోని రాము, ఎన్ ఎన్ రెడ్డి, మోస్రా సాయి రెడ్డి, గోపాల్ తదితరులు ఉన్నారు.

పేద విద్యార్థుల చదువులకు అండగా ఉంటా..

- దిక్సూచిలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్


దిక్సూచిలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఇందూర్ నగరం పట్టణ వైశ్య సంఘంలో ఆర్య వైశ్య గ్రాడ్యుయేట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దిక్సూచి-2.0 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ధన్ పాల్ మాట్లాడుతూ.. ఆర్య వైశ్య గ్రాడ్యుయేట్ అసోసియేషన్ వారు దిక్సూచి పేరుతో యువతకు దిశనిర్దేశం చేస్తూ, వారిలో ప్రతిభను వెలికితీయడం కోసం వారికి ఉపాధి అందించే లక్ష్యంతో, యువతకు ఉచిత కంప్యూటర్ ట్రైనింగ్, అలాగే జాబ్ మేళా నిర్వహించి ఉద్యోగ కల్పన వంటి అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు విద్యార్థులకు, వారి తల్లితండ్రులకు పిల్లల భవిష్యత్‌పైన పైచదువుల ప్రాముఖ్యం, వేదిక్ మ్యాస్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ఇలాంటి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్య వైశ్య గ్రాడ్యుయేట్ అసోసియేషన్‌కు తన ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థుల చదువులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కుక్కుట్ల నవీన్ కుమార్, డాక్టర్ బి.సాయి కిరణ్, గిన్నిస్ వరల్డ్ బుక్ రికార్డర్, డాక్టర్ కాంచన్ ముప్కాల్కర్, బీజేపీ నాయకులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నాగోల్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్, ఇల్లందుల ప్రభాకర్, మఠం పవన్, పవన్ ముందడ, మరవర్ కృష్ణ, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన విడిఏ వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పెరిగిన వీడీఏ రూ.11.30 పైసలు బీడీ యజమానులను 01 ఏప్రిల్ నుండి అమలు చేయాలని తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జేపీ గంగాధర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సమా వేశం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ సర్కార్ కోప్ట చట్టాన్ని తీసుకువచ్చి బీడి కార్మికుల బతుకులతో చెలగాటమాడుతుందని విమర్శించారు. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఐఎఫ్‌టీయూగా డిమాండ్ చేశారు. సమావేశంలో జే. సరూప, టీ .వసంత, ఎస్. నాగవేణి, బి .లక్ష్మి ఎం. సుప్రియ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసనగర్‌లో కుక్కల బెడదను నివారించండి

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని పెర్కిట్ శ్రీనివాసనగర్‌లో (కుక్కల గుట్ట) కుక్కల బెడద విపరీతంగా పెరిగి పోయిందని, వాటిని నివారించాలని కాలనీ అభివృద్ధి కమిటీ కన్వీనర్ జంగం అశోక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్లపై వెళు న్న ప్రజలపై దాడులు చేసి గాయపరుస్తున్నాయని ఆయన ఆందోళ చెందారు. ప్రజలు బయటకు వెళ్లేందుకు జంకుతున్నారని జంగం అశోక్ అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి కుక్కల బెడద నివారించాలని కోరారు.

జిల్లాలో పసుపు బోర్డు ఎక్కడ?

- కిసాన్ ఖేత్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి

నవతెలంగాణ-ముప్కాల్

జిల్లా ఎంపీగా గడిచిన ఐదేళ్ళ కాలం పాటు పనిచేసిన ధర్మపురి అర్వింద్ గత ఎన్నికల్లో మీరిచ్చిన హామీ జిల్లాకు పసుపు బోర్డు తెస్తానని అన్నారు. అందుకు రైతులకు హామీగా బాంగ్ పేపర్ సైతం రాసి ఇచ్చారు. ఎంపీగా ఐదేళ్ల పూర్తి చేసుకున్నావు. కానీ జిల్లాలో ఎక్కడ పసుపు బోర్డు కనబడుటలేదు. మరి మీరు జిల్లాలో పసుపు బోర్డును ఎక్కడ ఏర్పాటు చేశారో చెప్పాలని మండల కిసాన్ ఖేత్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం సాగర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌ను సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎంపీ ఎన్నికల్లో రైతులకు మోసపూరిత మాటలు చెప్పి ఎంపీ ఎన్నికల్లో విజయం సాధించారు. ఐదేళ్ల గడిచిన ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని మీరు ఈ సారి ఏ మొఖం పెట్టుకోని జిల్లాలో ప్రజలను ఓట్లు అడగడానికి వస్తారని ఎద్దేవాచేశారు. ఒకవేళ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తే అదెక్కడుందో తెలిపితే జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో సందర్శిస్తామని తెలిపారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ ఎంపీ కవితకు బుద్ధి చెప్పినట్లే ఈ ఎన్నికల్లో మీకు తగిన బుద్ధి చెప్పడానికి జిల్లా ప్రజలు, రైతులు అందుకు సిద్ధంగా ఉన్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఈ పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న టి.జీవన్ రెడ్డి గెలుపు ఖాయమని పేర్కొన్నారు.

హామీల అమలుకు ప్రశ్నించే నాయకుడు అవసరం

- నిజామాబాద్ ఎంపీ ఎన్నికల్లో బాజిరెడ్డిని గెలిపించాలి
- అరవింద్ గెలిచిన ఐదేళ్లలో ఒక్క రూపాయి పనిచేయలే
- పసుపు బోర్డ్ ఆఫీస్ ఎక్కడ?
- పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న జీవన్ రెడ్డి ఒక్కసారి ఇక్కడి ప్రజలకు అగుపడలేదు
- పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్


మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

హామీల అమలుకు ప్రశ్నించే నాయకుడు అవసరమని, నిజామాబాద్ ఎంపీ ఎన్నికల్లో బాజిరెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి అన్నారు. అరవింద్ గెలిచిన ఐదు ఏండ్లలో ఒక్క రూపాయి పనిచేయలేదని అన్నారు. అరవింద్ పసుపు బోర్డ్ ఆఫీస్ ఎక్కడ ఉందో చూపించాలని డిమాండ్ చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న జీవన్ రెడ్డి ఒక్కసారి కూడా ఇక్కడి ప్రజలకు అగుపడలేదని, అటువంటి వ్యక్తికి ఓట్లేసి మళ్ళీ మోసపోతామని ప్రజలను ప్రశ్నించారు. ఆదివారం మండల కేంద్ర శివారులోని లలిత గార్డెన్‌లో జరిగిన కమ్మర్ పల్లి, మోర్తాడ్, ఏర్గట్ల మండలాల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌తో కలిసి మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. 14 ఏండ్లు పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ 10 ఏండ్లలో అనేక రంగాలలో అగ్రగామిగా నిలిపారన్నారు. చెప్పినవి, చెప్పని అనేక హామీలు ఒక పద్ధతి ప్రకారం అమలు చేశారని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక అలవి కానీ హామీలు ఇచ్చి ప్రజలను ఏమార్చి అధికారంలోకి వచ్చిందన్నారు.

100 రోజుల్లో హామీలన్నీ నెరవేరుస్తామని ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలు చెప్పారని, ఇప్పుడు 120 రోజులవుతున్న ఒక్క బస్ హామీ తప్ప ఏ హామీ నెరవేర్చలేదని విమర్శించారు. ఉచిత విద్యుత్ అందరికి అని చెప్పి నిబంధనల పేరుతో కొందరికి చేశారన్నారు. ఫ్రీ సిలిండర్ అమలు సరిగ్గా లేదని, మొత్తం కట్టించుకుని సబ్సిడీ డబ్బులు ఎవరికి వేస్తున్నారో కూడా తెలియటం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎ ఱ వీ ు ల ు నెరవేర్చకుంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదన్నారు.

ఈ సందర్భంగా ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన అనేక హామీలను వీడియో స్క్రీన్ పై ఎమ్మెల్యే ప్రదర్శింపజేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎ ఱ వీ ు ల వీడియోలను గ్రామ గ్రామానా ఓటర్ల వద్దకు తీసుకెళ్లి హామీలు అమలు చేశారా? లేకుంటే కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలని ప్రజలను అడగాలని కార్యకర్తలను కోరారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ప్రస్తుతం పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ ఈ 5 ఏండ్లలో ఏనాడైనా మంచికి చెడుకు మీ గ్రామానికి వచ్చారా? అని ప్రశ్నించారు. ఏనాడు మీ వద్దకు రాని అభ్యర్థికి ఇప్పుడు మళ్లీ ఎంపీ ఎన్నికల్లో ఎందుకు ఓటు వేయాలన్నారు. పసుపు బోర్డ్, ఎర్రజొన్నల మద్దతు ధర విషయంలో పోయిన ఎంపీ ఎన్నికల్లో కవితమ్మకి ప్రజలు శిక్ష వేశారని, మరి ఇక్కడ ఎంపీగా గెలిచి, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి కూడా 5 రోజుల్లో పసుపు బోర్డ్ తెస్తా అన్న అరవింద్ 5ఏండ్లు అయిన తెలేదు.. మరి ఆయనకు ఓటు ఎందుకు వేయాలన్నారు. ఇప్పుడు మళ్లీ మోడీ పసుపు బోర్డ్ జీఓ ఇచ్చాడు.. బోర్డు ఏర్పాటు అయ్యిందని కొత్త నాటకం అడుతున్నాడన్నారు. పసుపు బోర్డు ఆఫీస్ రైతులకు చూపిస్తావా అని అరవింద్‌ను ప్రశ్నించారు. బాజిరెడ్డి గోవర్ధన్ 40 ఏండ్ల సుదీర్ఘ అనుభవం ఉన్న రాజకీయ నాయకుడు, అందరికి సుపరిచితుడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు పరచడానికి,ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఎంపీగా బాజిరెడ్డి గెలిపించాలని కోరారు. హమీలు నెరవేర్చకుంటే ప్రజలు ఒడిస్తారన్న భయం కాంగ్రెస్‌కు కల్పిస్తేనే ఇచ్చిన హామీలు అమలు అవుతాయన్నారు.

బాల్కొండ నుండి మంచి మెజార్టీ ఇవ్వండి... బాజిరెడ్డి

ఈ ఎన్నికల్లో బాల్కొండ నియోజవర్గం నుండి మంచి మెజారిటీ ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ కార్యకర్తలను కోరారు. ఎక్కడి కెళ్లిన పాజిటివ్ వేవ్ ఉందని, ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్ లో పని చేసిన అనుభవం, ప్రజలతో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. ఎంపీగా గెలిపించండి రాబోయే ఐదేళ్లు సేవకుడిగా పని చేస్తానన్నారు. జీవన్ రెడ్డి అధికారం అనే అహంకారంతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తాడని, అక్కడి ప్రజలు తనతో చెప్పినట్లు తెలిపారు. కొరుట్ల నియోజకవర్గ ప్రజలు సైతం అరవింద్‌కి మళ్ళీ ఒకసారి గట్టిగా బుద్ధి చెబుతాం అంటున్నారని, ఎంపీ అరవింద్ ఏరోజు గ్రామాల్లో కి వచ్చి ఒక్క పని చేసిన వాడు కాదన్నారు.

అహంకారం, అనుకోకుండా వచ్చిన ఎంపీ పదవి గర్వం తప్ప గెలిపించిన ప్రజలకు పని చేయాలన్న సోయి లేనివాడు అరవింద్ అన్నారు. తనను గెలిపిస్తే ఉంటే పార్లమెంట్ సమావేశాలప్పుడు ఢిల్లీలో ఉంట లేదంటే ఇక్కడ ప్రజల మధ్యలోనే ఉంటానన్నారు. ఈ సమావేశంలో కమ్మర్ పల్లి, మోర్తాడ్, ఏర్గట్ల మండలాల నుండి భారీగా ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు మాదిగల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తాం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాదిగల వ్యతిరేకి
- ఆత్మగౌరవం ఉన్న మాదిగలెవరు కాంగ్రెస్‌కు ఓటు వెయ్యరు
- ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ


దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పార్లమెంట్ స్థానాల్లో ఒక్క స్థానం కూడా కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ మాదిగలను ఘోరంగా అవమానించిందని, చివరికి ఉప ఎన్నిక జరుగుతున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ కూడా మాలలకే కేటాయించి మాదిగల ఆత్మగౌరవం దెబ్బతీసిందని, అలాంటి కాంగ్రెస్‌కు మాదిగల ఓట్లు అడిగే అర్హత లేదని ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆదివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కనక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అంటే మాలల పెత్తనం, రెడ్డిల రాజ్యం అని అర్థం అన్నారు. అందుకే తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క టికెట్ కుడా కేటాయించకుండా మాలలకు కాంగ్రెస్ కొమ్ము కాసిందని అన్నారు. మాదిగలను ఓట్లు వేసే యంత్రాలుగానే కాంగ్రెస్ భావిస్తోందని తెలిపారు. మాలలకు నెత్తి మీదకు ఎక్కించుకోవడం, మాదిగలను పాదాల కింద అణచి పెట్టడం అనాదిగా కాంగ్రెస్ అధికారికంగా అమలు చేస్తున్న ఆచారం అని అన్నారు. ఇంతటి అవమానం చేసిన కాంగ్రెస్ పార్టీ పట్ల మాదిగ జాతి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతీకారం తీర్చుకుంటుందని తెలిపారు. తన కుటుంబం సంక్షేమం కోసం ఎంత నిబద్దతతో పని చేస్తానో మాదిగల కోసం కుడా అంతే నిబద్దతతో పని చేస్తానని చెప్పిన రేవంత్ రెడ్డి మాదిగల వ్యతిరేకంగా వ్యహరిస్తు ఘోరమైన ద్రోహం చేశాడని అన్నారు. రేవంత్ రెడ్డి ఆత్మపరిశీలన చేసుకుని విధానాలలో మార్పు తెచ్చుకోవాలని అన్నారు. ఎంపీ స్థానాలలో కనీసం ప్రాతినిధ్యం ఇవ్వలేదని మాదిగలంతా ఆవేదన చెందుతుంటే మరోవైపు కంటోన్మెంట్ ఎమ్మెల్యే టికెట్ కూడా మాలలకు కేటాయించడం సిగ్గు చేటని అన్నారు. ప్రాతినిధ్యం ఇవ్వడం అనేది మాదిగల ఆత్మగౌరవ సమస్య అని, మాదిగల ఆ త్మా భి మా నా న్ని దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ నాయకులు మాదిగల ఓట్లు అడగడానికి రావద్దని అన్నారు. ఆత్మగౌరవంతో బతికే ఏ మాదిగ బిడ్డ కాంగ్రెస్ కు ఓటు వేయద్దని అన్నారు. కాంగ్రెస్ కు వ్యతిరేకంగా మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఇంకా వారం రోజుల పాటు పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు కొనసాగిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ జాతీయ నాయకులు మనికొల్ల గంగాధర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రోడ్డ ప్రవీణ్ మాదిగ, ఎంఎంఎస్ జాతీయ నాయకురాలు యమున మాదిగ, సత్తెక్కా, ఎంఎంఎస్ జిల్లా కన్వీనర్ పద్మ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సంయుక్త కార్యదర్శి ఐలపాక సుమన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ టౌన్ నాయకులు సతీష్, కళ్యాణ్, ఎమ్మార్పీఎస్ బోధన్ నాయకులు జీవన్ మాదిగ, మోహన్ మాదిగ, రవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మిసిమిలో వీడ్కోలు పార్టీ

- సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల హంగామా



వీడ్కోలులో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని మిసిమి ఉన్నత పాఠశాలలో ఆదివారం 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పార్టీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రస్మా జిల్లా కార్యదర్శి షఫీ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని మంచిగా చదవడం ద్వారా భవిష్యత్తులో పైకి ఎదుగువచ్చన్నారు. పదవ తరగతి విద్యార్థులు తమ ప్రవర్తనతో కింది తరగతి విద్యార్థులకు ప్రేరణగా నిలవాలన్నారు. మంచి గ్రేడులు సాధించడం ద్వారా కన్న తల్లిదండ్రులతో పాటు చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావచ్చని తెలిపారు. వీడ్కోలు కార్యక్రమంలో భాగంగా కిండర్ గార్డెన్ విద్యార్థులకు స్నాతకోత్సవం కూడా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహుతులను అలరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలే రవీందర్, కవి, వక్త లింబగిరి స్వామి, విజ్ఞాన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ హరీష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు క్రిష్ణ చైతన్య ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ సన్నాహక సమావేశం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సోమవారం బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఇందల్‌వాయి మండలంలో నిజామాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ వీ.గంగాధర్ గౌడ్ పాల్గొంటారని బీఆర్ఎస్ ఇందల్ వాయి మండల అధ్యక్షులు చిలువేరి గంగదాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ఇందల్ వాయి మండలంలోని ఇందల్‌వాయి గ్రామంలోని గంగపుత్ర ఫంక్షన్ హాల్‌లో మండల, గ్రామ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు బీఆర్ఎస్ భారీ ర్యాలీ, కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-ధర్పల్లి

మండలకేంద్రంలోని గురడి రెడ్డి సంఘంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ మండల అధ్యక్షుడు మైపాల్ యాదవ్, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు రాజ్ పాల్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి రూరల్ మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్, జడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన నున్నారని తెలిపారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి సమావేశ మందిరం వరకు ర్యాలీ ఉంటుందని అనంతరం సమావేశం ఉంటుందని చెప్పారు. మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమం విజయవంతం చెయ్యాలని వారు కోరారు. పార్లమెంట్ ఎన్నికల దృశ్య ఆయా పార్టీల నాయకులు సమావేశాలు మండల కేంద్రంలో ఒకే రోజు పెట్టడంతో గ్రామాల్లో అన్న నేను నీవెంటే అని చెప్పే ఆయా పార్టీల నాయకులు ఎటు వైపు ఉంటారో తేలిపోయే అవకాశం ఉందని కొందరు పరిశీలకులు అంటున్నారు. ఇరు పార్టీల నాయకులు రెండు సమావేశాలు ఒకే రోజు ఒకే గ్రామంలో పెట్టడంపై ప్రజల్లో ఉత్కంఠ నెలకొని ఉంది. కాగా తమ సమావేశంలో ఎక్కువ మందిని పోగుచేయ్యాలని ఇరు పార్టీల నాయకుల్లో ఉన్న ఉత్సాహం ఎలాంటి పరిణామలకు దారి తీస్తుందో వేచి చూడాలి.

శ్రీ క్రోధి నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

శ్రీ క్రోధి నామ సంవత్సర నూతన పంచాంగం ఆవిష్కరణను తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఇందూరు శాఖ అధ్యక్షులు కిరణ్ దేశ్ ముఖ్ ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత ఆధ్యాత్మికవేత్త వేలేటి గౌరీశంకర శర్మ చేతుల మీదుగా, పంచాంగ కర్తలు బ్రహ్మశ్రీ యల్లా ప్రగఢ చంద్ర శేఖర శర్మ బ్రహ్మశ్రీ పాలెపు శ్యామసుందర శర్మ చేతులమీదుగా ఆర్యానగర్ బ్యాంకు కాలనీ లో ఆదివారం సంఘం కార్యాలయం లో ఆవిష్కరించారు. సంగం అధ్యక్షులు కిరణ్ దేశ్ ముఖ్ మాట్లాడుతూ తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇప్పటి వరకు అనేక కార్యక్రమాలను చేపట్టామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. రాబోయే శ్రీ క్రోధి నామ సంవత్సరం ప్రజలందరూ సుఖ సంతోషాలను ఉండాలని, పాడిపంటలు బాగుండాలని ప్రార్థిస్తూ తెలుగు ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి రొట్టె సురేష్ శర్మ, కోశాధికారి పుల్కల్ రమేష్, సంఘం సభ్యులు మేడిచర్ల శ్రీనాథ్, ప్రకాష్ కులకర్ణి, కరణం సౌమ్య భరద్వాజ్, శైలజ, వీణ, శంకర్ రావు, లక్ష్మి నారాయణ భరద్వాజ్, లక్ష్మణ్ వైరాగర్, కోస్లీ చంద్రశేఖర్, మంచి కంటి శ్రీనివాస్ రావు, పిఆర్ఓ రామ్మోహన్ రావు, మల్లికార్జున్ రావు, మాజీ సర్పంచ్ గుండేరావు దేశ్ ముఖ్, యలమంచిలి వేణుగోపాల్, సంజీవ్ పండిట్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

- ఆయా పార్టీల నుండి భారీ చేరికలు
- పాల్గొననున్న ఎమ్మెల్యే, డా.భూపతి రెడ్డి
- నిజామాబాదు పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి

మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్ తెలిపారు. ఇట్టి సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి, నిజామాబాదు పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డితోపాటు మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్లు, తాహెర్ బిన్ హందాన్, జిల్లా అధ్యక్షుడు మానాలా మోహన్ రెడ్డి పాల్గొన నున్నారని ఆయన తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్న సమావేశానికి కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున సకాలంలో తరలి రావాలని కోరారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లనుండి కాంగ్రెస్‌లో భారీ చేరికలకు అవకాశం

ఆయా పార్టీలనుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్టు తెలిసింది. మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, సొసైటీ డైరెక్టర్లు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఇతర గ్రామ స్థాయి నాయకులు, యువకులు భారీ ఎత్తున కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. మాజీ మంత్రి మండవ అనుచరులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిసింది. భారీ చేరికలకు మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజ్, సీనియర్ నాయకుడు మనోహర్ రెడ్డిలు ప్రణాళికతో అందరికి ఏకం చేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని తెలిసింది.

IN THE COURT OF THE
HON'BLE SENIOR CIVIL JUDGE
AT NIZAMABAD.
S.O.P. No. 1 OF 2024

Between:-
Ampally Shiva Kumar and two others
...Petitioners
And
Desai Beedi Company & two others
....Respondents

To,
Respondent No.3
WHOMSOEVER IT MAY CONCERN.
The petitioners have filed S.O.P. on the file of the Hon'ble Senior Civil Judge at Nizamabad for issuing Succession Certificate which is posted for appearance of Respondents.
Interested persons may appear on 15-04-2024 at 10-30 am before the Hon'ble Senior Civil Judge at Nizamabad and file their counter with record. Otherwise, the Hon'ble court would decide the matter as per law.

// BY COURT ORDER //
D. VENKAT RAMANA GOUD,
M.Com, LL.M
ADVOCATE & NOTARY,
LANE BESIDE VISHWAM DIAGOSTIC,
SARASWATI NAGAR, ROAD.1,
NIZAMABAD.

కాంగ్రెస్ గూటికి మోపాల్ ఎంపిపి

నవతెలంగాణ-మోపాల్

ఎంపీపీ లతా కన్నీరం కాంగ్రెస్ లో చేరారు. ఆదివారం ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఎంపీపీ లతా, ఆమె భర్త సీనియర్ నాయకుడు కన్నీరం, కులాస్పూర్ తండా తాజా మాజీ సర్పంచ్ శ్రావణ్ కుమార్ తో పాటు, మండలానికి చెందిన పలువురు సీనియర్ బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు.

పాస్ పోర్ట్ పోయినది

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నేను మహమ్మద్ మజరుద్దీన్ తండ్రి పేరు: మక్బూల్ పాషా మహమ్మద్, H.No: 4-114, గ్రామం&మం: ముప్కల్, జిల్లా: నిజామాబాద్ వాసిని, ఈ మధ్యకాలంలో మేం మా పాత ఇంటి నుంచి నూతన ఇంటికి మా ఇంటి సామాన్లు మారుస్తున్న క్రమంలో నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది. పాస్‌పోర్ట్ నెం: T1113168, కావున ఎవరికైనా దొరికినచో ఈ సెల్ నెం. 73967 56150 కు సమాచారం అందించగలరు.

ఆలయాభివృద్ధికి భక్తుల విరాళం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని తిప్పాపూర్ గ్రామంలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ పునర్ నిర్మాణానికి హైదరాబాద్ పట్టణానికి చెందిన శ్రీనివాస్ లక్ష్మీ గిరిజ రూ.5,121 ఆలయ కమిటీ అధ్యక్షులు సిద్ధరాములకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ రావు పంతులు, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కుంట లింగారెడ్డి, ఆలయ పూజారి పాల్గొన్నారు.


విరాళం అదజేస్తున్న దంపతులు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
సోమవారం | ఏప్రిల్ 08, 2024 | www.navatelangana.com

బీరప్ప గుడి ప్రారంభోత్సవం

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన బీరప్ప గుడి ఆలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ బండివార్ విజయ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నూతనంగా నిర్మించిన ఆలయ ప్రారంభోత్సవానికి తాజా మాజీ సర్పంచ్ ధరాస్ సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డంవార్ లక్ష్మణ్, బీరప్ప గుడి నిర్మాణ కుల సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


ఆయల ప్రారంభోత్సవంలో పలువురు

క్రేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ
- బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

నవతెలంగాణ-కామారెడ్డి/దోమకొండ

కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, ఏఐసీసీ నేషనల్ సెక్రటరీ రోహిత్ చౌదరి, జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్ ఆధ్వర్యంలో బీబీపేట్ మండలానికి చెందిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ ఏదుల్ల ఇంద్రసేనారెడ్డి, జిల్లా డెయిరీ చైర్మన్ తిరుపతి రెడ్డి, బీబీపేట్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, తుజాల్పూర్ మాజీ సర్పంచ్ వెంకట గౌడ్, మండల వైస్ ఎంపీపీ కే.రవీందర్‌రెడ్డి తదితరులతో పాటు వీరి అనుచరులు 500 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, ఏఐసీసీ నేషనల్ సెక్రటరీ రోహిత్ చౌదరి, జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్ లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా షబ్బీర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో జహీరాబాద్ పార్లమెంట్ స్థానాన్ని కైవసం చేసుకోవడం కోసం అందరూ ఒక్కతాటిపై ఉండి కష్టపడాలన్నారు. పది సంవత్సరాల తర్వాత కేసీఆర్ పొలంబాట పట్టి రైతుల వద్దకు వెళ్లేలా చేసిన ఘనత కాంగ్రెస్ కార్యకర్తలకు దక్కుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేసి 80 వేల పుస్తకాలు చదివిన పెద్ద మనిషికి కాంగ్రెస్ కార్యకర్తల దెబ్బకు వర్షాకాలం ఎప్పుడొస్తుందో, ఎండాకాలం ఎప్పుడొస్తుందో తెలియకుండా చేశారని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తల దెబ్బకు బిఆర్ఎస్ పార్టీకి పార్లమెంట్ అభ్యర్థులు దొరకడం కరువయ్యారని అన్నారు. దేశంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని జోష్యం చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని, ఇందిరమ్మ రాజ్యం వస్తుందన్నారు. అందరికీ సమానత్వ పరిపాలన అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిబిపేట మండల అధ్యక్షులు సుతారి రమేష్, దోమకొండ జెడ్పిటిసి తిరుమల గౌడ్, ఇంద్రకరణ్ రెడ్డి, భూమాగౌడ్, స్వామి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కాంగ్రెస్‌లో చేరుతున్న దోమకొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు

దోమకొండ : మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ షబ్బీర్ అలీ సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. దోమకొండ సింగిల్ విండో అధ్యక్షుడు పన్యాల నాగరాజురెడ్డి, యూత్ బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి పిన్నెం నాగేంద్రవర్మ, ఎంపీటీసీ సభ్యురాలు కోట సదానంద, స్వామిగౌడ్, సంజీవరెడ్డి, సాయిలు, నర్సింలు, పోతుల రాజు, అంకత్ నర్సింలు, గాజులపల్లి శేఖర్, ఎర్ర కాశి, పుర్ర బాపురెడ్డి, భరత్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు అబ్రమైన రాజు, తాటిపల్లి శ్రీధర్, మట్ట శ్రీనివాస్, బాశెట్టి నాగేశ్వర్, వెంకట్‌గౌడ్, గాడి లింగంతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రభుత్వ సలహాదారుడు మహ్మద్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వచ్చే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కషి చేయాలని పిలుపునిచ్చారు.

ఏఎస్ఆర్ ఫౌండేషన్ మండల కమిటీ ఎన్నిక


ఎన్నికైన ఫౌండేషన్ మండల కమిటీ

నవతెలంగాణ-పిట్లం

ఏఎస్ఆర్ ఫౌండేషన్ మండల కమిటీని ఆదివారం బాలుర ఉన్నత పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఫౌండేషన్ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ తెలిపారు. మండలాధ్యక్షులుగా హనుమ ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి బత్తిని పవన్, కోశాధికారి చాకలి పండరి, ఉపాధ్యక్షులు రాకేష్ ముదిరాజ్, శివ, సహాయ కార్యదర్శి హనుమ అజయ్, అఖిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ జహంగీర్, బాగంత్ సాయి, గోవింద్‌సింగ్, సలహాదారులుగా హనుమ నారాయణ, సిరిడి కొండ సురేష్, కాటేపల్లి రవి, వెంకటేష్, సభ్యులుగా కుమ్మరి అరవింద్, రవీందర్, కురుమ శ్రీశైలం, గువ్వా ప్రశాంత్, శేఖర్, అజయ్, బాలరాజ్‌ను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాట్లాడుతూ.. ఏఎస్ఆర్ ఫౌండేషన్ అక్షరం, ఆరోగ్యం, అభివృద్ధి అనే నినాదంతో సేవలు అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామానికి సేవా కార్యక్రమాలను కమిటీల ద్వారా విస్తరింపచేయనున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు బంగారు రవి, నాయకులు బొప్పని శ్రీనివాస్, సంగు బాలకృష్ణ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు నూతన కార్యవర్గం ఎన్నిక


ఎన్నికైన నూతన కార్యవర్గం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా కొమ్ము భాస్కర్‌ను, ఉపాధ్యక్షులుగా కొమ్ము సురేష్, ప్రధాన కార్యదర్శి ముదాం రాజు, కోశాధికారి కొమ్ము రమేష్, సహాయ కార్యదర్శి కొమ్ము ప్రతంజలి, సలహాదారులు రాజయ్య, స్వామి, రాజేష్, రాజశేఖర్, చంద్రమోహన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మున్నూరు కాపు సంఘం సభ్యులు తెలిపారు. అనంతరం అధ్యక్షులు మాట్లాడుతూ.. మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని హామీనిచ్చారు.

సేవకు కులమతం అడ్డు రాదు

- రాష్ట్ర సీనియర్ న్యాయవాది, మొహమ్మద్ మైన్ అహ్మద్ ఖాద్రి

నవతెలంగాణ-లింగంపేట్

సేవ చేయడానికి కులం మతం అడ్డురాదని, అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయడమే నా ధ్యేయమని రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది, జలమండలి మాజీ సభ్యులు మహమ్మద్ మోయిన్ అహ్మద్ ఖాద్రి అన్నారు. ఆదివారం మండలంలోని ముస్తాపూర్ గ్రామంలో రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద బోరు మోటర్‌ను ప్రారంభించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని ఐదోవార్డు, ఆరో వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో గ్రామస్తులు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తమ దృష్టికి తీసుకురావడంతో ఆయన సకాలంలో స్పందించి బోర్ మోటార్ వేయించి వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సేవ చేయడానికి కులమతాలు అడ్డురావని అన్ని మతాల సారాంశం ఒక్కటేనన్నారు. ఈ సందర్భంగా ఆయనను ముస్తాపూర్ గౌడ సంఘం నాయకులు, గ్రామస్తులు శాలువా కప్పి పూలదండలు వేసి ఘనంగా సన్మానించారు. లింగంపేట్ గ్రామంలో ఐదో వార్డ్, ఆరో వార్డుకు చెందిన గ్రామస్తులు వార్డు సభ్యులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో మహమ్మద్ కాసిఫ్ రవిగౌడ్, ప్రతాపరెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, సిద్ధు, అమృత్‌రావు, సంగమేశ్వర్, నారాయణ, బాబారాజు తదితరులు పాల్గొన్నారు.


బోరుమోటర్‌ను ప్రారంభిస్తున్న అహ్మద్ ఖాద్రి

ఆదర్శ పాఠశాలలో ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష ముగింపు


ప్రవేశపరీక్షకు హాజరైన విద్యార్థులు

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని ప్రిన్సిపాల్ చంద్రకళ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతి ప్రవేశానికి మొత్తం 206 మంది దరఖాస్తు చేసుకోగా ప్రవేశ పరీక్షకు 182 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆమె పేర్కొన్నారు. ఏడో తరగతి నుంచి పదవ తరగతి ప్రవేశానికి మొత్తం 141 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 117 మంది విద్యార్థులు హాజరైనట్టు ఆమె తెలిపారు.

రుషేగావ్‌లో సప్తాహ

నవతెలంగాణ-మద్నూర్

మూడు రాష్ట్రాలకు పూర్తిగా సరిహద్దులో గల మద్నూర్ మండలంలో సప్త కార్యక్రమాలు ప్రతి గ్రామంలో ప్రత్యేకంగా నిర్వహిస్తారు. అందులో భాగంగా ఆదివారం సైతం మండలంలోని రూసేగావ్‌లో సప్తహ కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు హన్మండ్లు స్వామి, వట్నాల్ వార్ రమేష్ పాల్గొన్నట్లు ఆ గ్రామ తాజా మాజీ సర్పంచ్ గోవిందు తెలిపారు.

బూత్ అధ్యక్షుల నియామకం

నవతెలంగాణ-మద్నూర్

బిజెపి ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షుల నియామకాలను చేపట్టారు. మండల అధ్యక్షులు తేప్పవార్ తుకారం ఆదివారం మండలంలోని తడిహిప్పర్గ గ్రామంలోని మూడు నాలుగు బూతులకు నూతన అధ్యక్షులుగా లింగురాం, ప్రకాష్‌ను నియమించారు. కార్యక్రమంలో కృష్ణ పటేల్, తులావార్ సంతోష్, సునీల్ దేశాయ్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.


నియామకమైన బూత్ అధ్యక్షులు

నీలా క్యాంపులో బిక్ష


భిక్షలో పాల్గొన్న హనుమాన్ స్వాములు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా క్యాంప్ గ్రామంలో స్నేహ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ సిద్దయ్య జ్యోతి తన సొంత గ్రామంలో హనుమాన్ స్వాముల బిక్షను ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ బిక్షకు స్నేహ సొసైటీలోనున్న అనాథ విద్యార్థిని విద్యార్థులు 60 మంది విచ్చేసి మండల భిక్షలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి హనుమాన్ మాల ధరించిన స్వాములు పాల్గొని దీక్ష చేశారు.

పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్మన్..

మండలంలోని నీలా క్యాంప్ గ్రామంలో స్నేహ సొసైటీ డైరెక్టర్ డాక్టర్ సిద్దయ్య మండల భిక్ష ఏర్పాటు చేయగా ఈ మహా దీక్షకు జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నేహ సొసైటీ డైరెక్టర్ సిద్దయ్య అనాథలకు ఆశ్రమం ఇవ్వడమే కాకుండా, మండల బిక్షకు ముందుకు రావడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గురు స్వామి మార నాగభూషణం, సాయినాథ్ స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపాల్ జ్యోతి, రమణ రావు, శేఖర్‌రావు, నర్సింగ్‌రావు, గురుస్వామి మార నాగభూషణం, సాయినాథ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం


చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-వర్ని

తుక్కుగూడ నియోజకవర్గంలో శనివారం కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభలో నిరుద్యోగ యువతకు అప్రెంటిస్ స్కాలర్‌షిప్ లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా ప్రకటించినందున సీఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ చిత్రపటాలకు ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఘన్‌పూర్ గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ.. యువతను నిరుద్యోగం నుంచి దూరం చేయడానికి, ఆర్థికంగా ఎదగడానికి రూ.లక్ష ఉచితంగా అందజేయడం అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఎంపీని కూడా గెలిపించే విధంగా గ్రామస్థాయి నుంచి పార్టీ కోసం బలోపేతంగా పనిచేస్తామని అన్నారు. కార్యక్రమంలో గూని బాలరాజు, జంగం సాయికృష్ణ, మేదరి బెల్లం మల్లేష్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతి

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరి మృతిచెందారు. ఈ ఘటన మండలంలోని మాసన్‌పల్లి గ్రామానికి చెందిన గొర్రె నవీన్ (34) ఆత్మకూర్ గేటు వద్ద బోధన్ - హైదరాబాద్ ప్రధాన రహదారిపై శనివారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మాసంపల్లి గ్రామానికి చెందిన గొర్రె నవీన్ ఎల్లారెడ్డి మండలం పెద్దరెడ్డిలో పని ఉందని రాత్రి 9 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లాడు. ప్రధాన రహదారి వెంట పెద్దారెడ్డి వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తలకు బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య గొర్రె సువర్ణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. గొర్రె సువర్ణ ఫిర్యాదులో తన భర్త మరణంపై హార్వెస్టర్లపై అనుమానం ఉందని పేర్కొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశ పరీక్షలు


ప్రవేశ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఆదివారం ఆరవ తరగతి ప్రవేశ పరీక్షలను నిర్వహించినట్లు సాటాపూర్ (వీరన్నగుట్ట) పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. ఈశ్వర్ పేర్కొన్నారు. ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో 100 ఖాళీలకు గానూ 162 మంది విద్యార్థిని విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారని ఆయన పేర్కొన్నారు. డివోటి.గోపి, పాఠశాల నిర్వహకురాలు సౌమ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం


బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని బస్వాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన సిద్దయ్య కుటుంబానికి లంబడి స్వామి యువసేన ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇస్రాయెల్ బుచ్చయ్య, గంగయ్య భూషణం, సామెల్, సాయిలు, నవీన్, బ్యాండ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బీబీపాటిల్ హ్యాట్రిక్ సాధించడం ఖాయం

- జుక్కల్ మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారం

నవతెలంగాణ-మద్నూర్

జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీగా బీబీపాటిల్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారం పేర్కొన్నారు. ఆదివారం జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్, అలాగే కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, బిజెపి కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణతారతో కలిసి ఆయన మాట్లాడారు. జుక్కల్ నియోజకవర్గంలో మెజార్టీ రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే అన్నారు.

ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు సురేష్ గొండ

నవతెలంగాణ-పిట్లం

అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పైన రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్‌ను తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు టీచర్లకు 2 లక్షలు, హెల్పర్‌లకు ఒక లక్ష, 60 సంవత్సరాలు పైబడిన వారికి వీఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తూ కొత్త జీవో ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటీవల నిర్వహించిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలలో భాగంగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, రూ.26 వేలు కనీస వేతనం అమలు చేయాలని, సొంత భవనాలు లేని అంగన్వాడీ సెంటర్లకు నిధులు మంజూరు చేసి సొంత భవనాలు నిర్మించి, అంగన్వాడీ కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, కనీస మౌలిక సౌకర్యాలతో పాటు చిన్నారులకు ఆట వస్తువులు ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో అంగన్వాడీ టీచర్లకు సరఫరా చేసిన మొబైల్స్ కొందరికి పని చేయడం లేదని వాటి స్థానంలో కొత్త మొబైల్స్ అందజేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన మాజీ సర్పంచ్

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో శనివారం రాత్రి నిరుపేద కుటుంబానికి చెందిన బసని దుర్గయ్య అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబానికి పోల్కంపేట్ గ్రామ మాజీ సర్పంచ్ పద్మనాగరాజు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్ మోహన్‌రావు ఆదేశానుసారం.. అంత్యక్రియల ఖర్చు నిమిత్తం దుర్గయ్య భార్య సాయవ్వకు రూ.4000 ఆర్థిక సహాయం ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అధైర్య పడొద్దని అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఎల్లయ్య, నల్లపోచయ్య, ఎల్లయ్య రాము, నవీన్, సిద్దిరాములు తదితరులు పాల్గొన్నారు.


ఆర్థికసాయం అందజేస్తున్న మాజీ సర్పంచ్

నియోజకవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ-బోధన్

బోధన్ నియోజకవర్గ సమావేశాన్ని బోధన్ పట్టణంలో సోమవారం నిర్వహించనున్నట్టు కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగాశంకర్ తెలిపారు. కావున కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి బోధన్ అసెంబ్లీ కార్యకర్తల సమావేశానికి హాజరవుతున్నారని, కావున ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో నాయకులు పాషా మోహిమద్దీన్, శరత్‌రెడ్డి, నాగేశ్వరరావు, దాము తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-మోపాల్

మండలంలోని బోర్గం(పి) సొసైటీ పరిధిలోగల తాడేం, బోర్గాం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఆదివారం సొసైటీ సీఈవో కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర ఉంటుందని, సకాలంలో కూడా డబ్బులు రైతులకు చేరే విధంగా చూస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా స్వచ్ఛ కాలనీ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రెండు గంటలు అనే నినాదంతో నిర్వహిస్తున్న స్వచ్ఛ కాలనీ సమైక్య కాలనీ కార్యక్రమం 41వ వారం ఈ ఆదివారం కాలనీలోని రోడ్డు నెంబర్-1లో ఉత్సాహంగా శ్రమదానం నిర్వహించారు. ఈ రోడ్డుపై గత వారం కొంత భాగం శుభ్రం చేశారు. ముళ్ళ పొదలను, పిచ్చి మొక్కలను తొలగించారు. పనికిరాని చెట్లను నరికేశారు. వ్యర్థాలను, చెత్తా చెదారాన్ని కాల్చేశారు. ఇరిగేషన్ భవనాల పరిసరాల్లో చెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు గోసికొండ అశోక్ మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి పార్టీలకతీతంగా నిధులు మంజూరు చేసి ప్రోత్సహించాలని అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులను కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు సాయిబాబాగౌడ్ అభివృద్ధి కమిటి ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గోసికొండ అశోక్, ఆలయ కమిటి అధ్యక్షుడు పుప్పాల శివరాజ్ కుమార్, కాలనీ కోశాధికారి సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు సుంకె శ్రీనివాస్, కార్యదర్శులు రాజు, రాజ్ కుమార్, ఎస్సారెస్పీ డిఇ గణేశ్, ఎల్టీ కుమార్, యువజన కాంగ్రెస్ నాయకుడు శేక్ బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

మండలంలోని అంక్సాపూర్ గ్రామంలో 2003 2004 సంవత్సరానికి బ్యాచ్ వారు నర్సాపూర్ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులైన విఠల్, ఆంధ్రయ్య, గంగ ప్రకాష్, పండగౌడ్, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, పూర్వవిద్యార్థులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ తమ పాఠశాలలో జరిగిన పూర్వ తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని మాట్లాడడం జరిగింది. అలాగే ఉపాధ్యాయులు కూడా తమ విద్యాబోధన గురించి భవిష్యత్తులో అందరూ శ్రద్ధతో నడుచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కేసీఆర్ చంద్రబాబును విమర్శించడం బుద్ధితక్కువ పని

- టీడీపీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాదాగౌడ్



మాట్లాడుతున్న దేగం యాదాగౌడ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

చంద్రబాబును కేసీఆర్ విమర్శించడం బుద్ధితక్కువ పని అని తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు దేగాం యాదాగౌడ్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారం కోల్పోయి మతిభ్రమించి నోటికి వచ్చినవిధంగా రాజకీయ బిక్షపెట్టిన నాయకున్నే కరీంనగర్‌గలో విమర్శించడం సిగ్గులేని చర్య అని అన్నారు. కెసిఆర్ దుర్మార్గమైన పది సంవత్సరాల పాలన వల్లే ప్రజలు బుద్ధి చెప్పారని తెలిపారు. ప్రెస్ మీట్లో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని దుర్మార్గుడు, మూర్ఖుడు అని దూషించడం పట్ల తీవ్రంగా ఖండించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారం కోల్పోయిన తర్వాత అసహనంతో ఆక్రోషంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడు తున్నారని విమర్శించారు. దేశంలో కెల్లా పెద్ద అవినీతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, తెలంగాణలో 10 సంవత్సరాలు దుర్మార్గమైన దరిద్రపు పాలన చేసినందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టిన కేసీఆర్‌కు బుద్ధి రాలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేనేత కార్మికులు, రైతులు, నిరుద్యోగ యువత అనేక మంది ఆత్మహత్య చేసుకొని చనిపోతే, ఒక్క సారైనా కేసీఆర్ పరామర్శించారా.. అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు హయాంలో చేనేత కార్మికులు చనిపోతే పట్టించు కోలేదని కేసిఆర్ అసత్య ఆరోపణలు చేయడం విడ్డురంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రిగా మొట్టమొదటి సారిగా సహకార సంఘాలకు సంబంధం లేకుండా చేనేత కార్మికులను ప్రోత్సాహించే ఉద్దేశంతో వారిని 'దీన్ దయాల్ హత్ కర్ఘ ప్రోత్సాహం 'పథకం చేపట్టారని, ఎక్సయిజ్ సుంకం విధించని దారాన్ని చేనేత కార్మికులకు సరఫరా చేశారని, వారి ఉత్పత్తులను విక్రయించడానికి వీలుగా నేతబజార్లను ఏర్పాటు చేశారని తెలిపారు. దేశంలోనే మొదటి సారిగా రాష్ట్ర ప్రభుత్వం కరెంటు యూనిట్ రేటును 1.74 పైసల నుంచి 0.87 పైసలకు తగ్గించిందన్నారు. మరమగ్గాలా ఆధునీకరణకు ఒక్కో మరమగ్గానికి రూ.20వేలు ఇచ్చారని తెలిపారు. గ్రూప్ ఇన్సూరెన్సు పథకాన్ని అమలు చేశారని, చేనేత సహకార సంఘంలో ఉన్న వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేసి నేత కార్మికులను చంద్రబాబు ఆదుకున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేనేతకి 300 కోట్ల ఆర్డర్ కాపీ ఇచ్చి వారి డబ్బులు రిలీజ్ చేయకుండా పొట్టకొట్టి చంద్రబాబును విమర్శించడం సిగ్గుచేటు అని అన్నారు. బతుకమ్మ చీరల పని కార్మికులకు ఇచ్చామని చెప్పి కోట్ల రూపాయలు బీఆర్ఎస్ నాయకులు నేత కార్మికులతో పని చేయించుకుని అధికారంలో ఉన్నప్పుడు వాళ్లకు డబ్బులు ఇవ్వలేదని ఇప్పుడు తమ అసమర్థతను కప్పించుకోవడం కోసం టీడీపీని విమర్శించడం సిగ్గుచేటు అని అన్నారు. సమావేశంలో అర్బన్ ఇంచార్జి వినోద్ కుమార్, అర్బన్ అధ్యక్షులు అంబిక సత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కల్లెడ గంగాధర్, జనరల్ సెక్రటరి శంకర్ ముదిరాజ్, అనుబంధ సంఘ అధ్యక్షులు బొబ్బ నరసింహ రావు, వసుల రాజు, లవంగ రాజు, నాగేశ్వర్ రావు, ఇప్పాలపల్లి విష్ణు, రవికుమార్ పాటిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

పెట్రేగి పోతున్న వీడీసీల ఆగడాలు

- వెనుకున్నది ఎవరు?
- వీరి ఆధిపత్యానికి అంతం ఎప్పుడు?

నవతెలంగాణ-ఆర్మూర్



జిల్లాలోని బాల్కొండ ,,ఆర్మూర్ డివిజన్లో పరిధిలో గ్రామాలలోని గ్రామ అభివృద్ధి కమిటీలు(వీడీసీ) రెచ్చిపోతున్నాయి ...తమ ఆధిపత్యం కోసం ఇతర కులాలను తమ గుప్పిట్లో పెట్టుకునేందుకు వీడీసీ ముసుగు ధరించాయి. గ్రామ అభివృద్ధి కమిటీలు తమ మాటే శాసనం తాము చెప్పిందే వేదం అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. గ్రామాల్లో ఏ చిన్న తప్పు జరిగిన పంచాయితీలు చేసి జరిమానాల విధిస్తున్నారు. జరిమానాలు సైతం వేల రూపాయల నుంచి లక్షల్లో వసూలు చేస్తూ గ్రామ అభివృద్ధి కమిటీలు జల్సాలు చేస్తున్నాయి. కొన్ని గ్రామాల్లో జరిమానా రూపంలో వసూలు చేసిన డబ్బులతో వాణిజ్య సముదాయాలు నిర్మించారంటే ఇంత మొత్తంలో వసూలు చేశారో తెలిసిపోతుంది. కొందరు గ్రామ అభివృద్ధి కమిటీ వేధింపులకు ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డ ఘటనలు జరిగాయి.

పిప్రి గ్రామ మాజీ ఎంపీటీసీని సైతం

మండలంలోని పిప్రి గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యులు సాయన్న కుటుంబం గ్రామ అభివృద్ధి కమిటీ బహిష్కరించడంతో ఆయన శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గ్రామంలో వ్యవసాయ భూమి విషయంలో సాయన్నకు, భూమన్నల మధ్య తగాదా ఏర్పడింది. దీంతో గ్రామ అభివృద్ధి కమిటీకి ఫిర్యాదు చేయగా పంచాయతీ నిర్వహించి రెండు లక్షల జరిమానా విధించారు. జరిమానా చెల్లించిన కుల సంఘం వారి మద్దతుతో రెండు నెలల క్రితం గ్రామ బహిష్కరణ చేసినట్టు, గ్రామంలో కిరాణం సామాన్లు, హోటల్లో టీ తాగునీరు సైతం ఇవ్వడం లేదని వాపోయారు. తన కుటుంబాన్ని బహిష్కరణ చేయడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోయారు. ఇటీవల మోర్తాడ్ మండల కేంద్రంలో రజక కుటుంబ సభ్యులపై బహిష్కరణ చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసిన ఘటన మరువకముందే పిప్రి మాజీ ఎంపీటీసీ సభ్యుని ఉదంతం వెలుగులోకి వచ్చింది.

ఆలూరు మండల కేంద్రంలో...

ఆలూర్ మండల కేంద్రంలో నివసించే ఇస్సాపల్లి నారాయణ, సుమలత దంపతులకు వారసత్వంగా 4 ఎకరాల 20 గుంటల భూమి ఉంది. సుమారు 55 సంవత్సరాల నుండి ఈ భూమిని సాగుచేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. వీరి వ్యవసాయ భూమి పక్కన గడ్డం యశోదకు చెందిన భూమి ఉంది. యశోద తమ భూమిలో అక్రమంగా చొరబడి ఇందులో కొంత భూమి తనదని పేర్కొంటూ గొడవ పడుతుందన్నారు. తమ వ్యవసాయ భూమిలో అక్రమంగా చొరబడి ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నందున న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఇంజక్షన్ ఆర్డర్ ను సైతం పొందినట్లు వివరించారు. గత నెల 5న వ్యవసాయ భూమిలో అక్రమంగా చొరబడి ట్రాక్టర్‌తో దున్నుతుండగా కుటుంబ సభ్యులం అడ్డుకున్నామన్నారు. దీంతో యశోద, ఆమె అనుచరులు మాతో గొడవపడి దౌర్జన్యానికి దిగి, దూషించి చంపడానికి యత్నించారని చెప్పారు. వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమిని ఆక్రమించుకోవడానికి యత్నిస్తున్న యశోదపై చర్యలు తీసుకొని తమ భూమిని కాపాడాలని ఆర్డీవో రాజాగౌడ్‌ను కోరారు.

2015లో జడలు విప్పిన కుల వివక్ష..

ఆర్మూర్ మండలంలోని మంతిని గ్రామంలో 2015లో దళితులకు కేటాయించిన భూమిపై గ్రామ పెత్తందారుల కన్ను పడింది. ఆ గ్రామంలో ఏ దళితుడికి అర ఎకరా, ఎకరాకు మించి భూమి లేదు.. అలాంటి దళితుల ఆధీనంలో ఇంత భూమి ఎందుకని కక్షగట్టారు ఆ భూమిని రంగనాయక గుడికి ఇచ్చేయాలని పేచి పెట్టారు. దీనికి దళితులు అంగీకరించలేదు. దొరగారు మా దళితుల కోసమే ఇచ్చారు అది మా ఆధీనంలో ఉండాలి మేం ఎవ్వరికీ ఇవ్వం అని ఖరాఖండిగా చెప్పారు. దీనిపై పెత్తందారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్తులందరినీ పిలిచి గ్రామసభ నిర్వహించారు. ఇక్కడ కూడా దళితులు అదే విషయం చెప్పడంతో సమావేశం నుంచి దళితులను వెళ్లగొట్టారు. ఆ తర్వాత పెత్తందారులంతా కలిసి దళితులను గ్రామ బహిష్కరణ చేస్తున్నట్టు తీర్మానం చేశారు. వారితో మాట్లాడితే 1000 జరిమానా విధిస్తామని ప్రకటించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా ఆధిపత్య కులాలకు చెందిన యువకులు ఎస్సీలు ప్రతిష్ఠించిన వినాయకుడి విగ్రహం వద్దకు వచ్చి కాళీ గాజు సీసాలు పగలగొట్టి బీభత్సం సృష్టించడం అప్పట్లో తీవ్ర చర్చనీయాంశం అయింది. 2019లో నందిపేట మండలంలోని మారంపల్లి గ్రామంలో 80 దళిత కుటుంబాల బహిష్కరణ, ఇదే మండలంలోని షాపూర్ గ్రామంలో ఓవర్గానికి చెందిన ఒకరిని గ్రామ బహిష్కరణ చేయడం భీమ్గల్‌లో యాదవులను బహిష్కరించిన ఘటన, వేల్పూర్‌లో ఇరు వర్గాల మధ్య జరిగిన భూ వివాదం చిలికిచిలికి గాలివాన అయింది. ఇరు వర్గాలు ఘర్షణలకు దిగడంతో పరిస్థితి చేయి దాటిపోయింది..

రాజకీయ పార్టీల మౌనం వెనక ఆంతర్యం ఏంటో?

జిల్లాలో చోటుచేసుకుంటున్న బహిష్కరణలు రాష్ట్ర వ్యాప్తంగా చర్చాంశనీయం అవుతున్నాయి. ఈ ఘటనలపై ప్రధాన పార్టీల జిల్లా నాయకత్వం మాత్రం మాట మాట్లాడడం లేదు..

వీడీసీల అరాచకాలపై పోలీసుల నజర్

గ్రామ అభివృద్ధి కమిటీలపై చర్యలు తీసుకునేందుకు జిల్లా సిపి కల్మేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసులు రంగం సిద్ధం చేసుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని గ్రామ అభివృద్ధి కమిటీలు జిల్లాలోనే తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. చివరకు గ్రామ అభివృద్ధి కమిటీల ఆగడాలు కుటుంబాలను వెలివేసే వరకు వెళ్లడం జరిగాయి. గ్రామ అభివృద్ధి కమిటీలతో పెట్టుకోవడం ఎందుకని ఇప్పటివరకు చూస్తూ ఊరుకున్న ప్రజలు సైతం వీడీసీలపై తిరగబడి పోలీసులను ఆశ్రయిస్తున్నారు. గతంలో ఎన్నోసార్లు వీడీసీలపై కేసులు నమోదు చేసిన చివరికి రాజీగానే ముగిస్తున్నాయి. గత సంవత్సరం డిసెంబర్ నెలలో రెండు వారాలుగా వీడీసీలు చేసిన ఆగడాలపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో 5 కేసులు నమోదు చేసి 42 పందిని రిమాండ్‌కు తరలించారు.. వీడీసీల ఆగడాలపై పోలీసులకు ఫిర్యాదు చేసిన రాజకీయ ఒత్తిళ్లతో సదరు పోలీస్ ఉన్నతాధికారికి బదిలీని బహుమానంగా ఇచ్చారు.

కఠిన చర్యలు తీసుకుంటాం....

గ్రామాల్లో సమాంతర ప్రభుత్వం నడిపి సామాన్య ప్రజలకు ఇబ్బందులకు గురి చేసే వీడీసీలపై కఠిన చర్యలు తీసుకుంటాం.. ఫిర్యాదులు వస్తే పూర్తిస్థాయి విచారణ జరిపి కేసులు నమోదు చేస్తాం.. వీడీసీలపై ఫిర్యాదు చేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం.

బస్వా రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ఆర్మూర్.

వడదెబ్బ.. జాగ్రత్తలతోనే నివారణ

- అత్యవసరమైతేనే బయటకి వెళ్లాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఎండాకాలం ప్రారంభమైంది.. ప్రజలు తమ పనులపై వివిధ సమయాల్లో బయటకు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. అయితే వేసవికాలం ఉండడం వల్ల వడదెబ్బ సోకే ప్రమాదముంది అయితే వడదెబ్బ లక్షణాలు దాని నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై వైద్యులు పలు సలహాలు, సూచనలు చేస్తున్నారు ఈ సూచనలు సలహాలు పాటించి వడదెబ్బ తగలకుండా తమకు తాము కాపాడుకోవాలని సూచిస్తున్నారు.

ఎలా వస్తుంది.

తీవ్రమైన ఎండ తీవ్రత, వేడి గాలులు వీచినప్పుడు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఎక్కువ సంఖ్యలో ఉంటుంది.

లక్షణాలు..

తీవ్రమైన శరీర ఉష్ణోగ్రత పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాడి వేగంగా కొట్టుకోవడం, నాలుక ఎండిపోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం, పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మారక స్థితిలో చేరడం జరుగుతు ఉంటుంది.

ప్రథమ చికిత్స..

వడదెబ్బ తగిలిన వ్యక్తి శరీరాన్ని చల్లని నీటితో ముంచిన గుడ్డతో తుడవాలి. వడదెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన చల్ల, కొబ్బరి నీళ్ల, నిమ్మరసం, గ్లూకోజ్ కలిపిన నీటిని తాగించాలి. ఏమాత్రం అలస్యం చేయకుండా దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి, లేదా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు తరలించి చికిత్సను అందజేయాలి.

జాగ్రత్తలు..

ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం ఏదైనా ఆటలు ఆడడం చేయరాదు. తప్పని పరిస్థితిలో మాత్రమే ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక తలపై ధరించాలి. తెల్లటి నూలు వస్త్రాలు శరీరంపై ధరించాలి. ఇతర ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి. ముఖ్యంగా పిల్లలు, వృద్దులు, అనారోగ్యంతో బాధపడేవారు చాలా జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

వేడిగా ఉన్న రోజుల్లో తప్పనిసరిగా గొడుగు వాడాలి. తెలుపు రంగుగల పరుచటి కాటన్ వస్త్రాలు ధరించాలి. రుమాలు పెట్టుకోవాలి.

చేయకూడనివి..

సూర్యకిరణాలకు వేడిగాలికి గురి కాకూడదు. వేడిగా ఉన్న సూర్యకాంతిలో గొడుకు లేకుండా తిరగరాదు. వేసవికాలంలో నలుపు రంగు దుస్తులు మందంగా ఉండి ఉండే దుస్తులు ధరించరాదు.

నెత్తికి టోపీలు పెట్టుకోవాలి. చెవిలో వేడి గాలులు పోకుండా చూసుకోవాలి. సూర్యకాంతిలో తిరగరాదు. తీవ్రమైన ఎండలో దాహం వేయకపోయినా వీలైనప్పుడల్లా తగినంత నీరు తాగాలి. ప్రయాణించేటప్పుడు తాగునీరు తీసుకెళ్లాలి. ఓఆర్ఎస్ ప్యాకెట్ను వెంట ఉంచుకోవాలి. నిమ్మరసం, మజ్జిగ, పళ్ళ రసం లాంటి పానీయాలు ఇంట్లో తయారు చేసుకొని తాగాలి. పండ్ల రసాలు అనగా పుచ్చకాయ కర్బూజా, ఆరెంజ్, ద్రాక్ష, పైనాపిల్, దోసకాయ లాంటి సీజనల్ పండ్ల రసాలను తీసుకోవాలి. వేసవికాలంలో సన్నని వదులుగా లేత రంగులో ఉండే కాటన్ వస్త్రాలను ధరించడం మంచిది. తలను టోపీతో గానీ కర్చీఫ్‌తో గాని తువ్వాలతో గాని కప్పుకోవాలి. సూర్యరస్మి నేరుగా బహిర్గతం అయ్యే సమయంలో గొడుగు లాంటివి ఉపయోగించాలి. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు బూట్లు లేదా చెప్పులు ధరించాలి. పత్రికలు, రేడియో, టీవీ చూడడం ద్వారా వార్తలో అప్రమత్తత ఎండ యొక్క తీవ్రతను తెలుసుకోవాలి. వీలైనంతవరకు ఇంట్లోనే ఉండండి. అత్యవసరమైతే తప్ప ఎండ ఉన్న సమయంలో బయటకు వెళ్ళరాదు. తిరగరాదు.. ఉదయం, సాయంత్రం వేళలోనే బయట ఏదైనా పని ఉంటే చేసుకోవాలి. బాగా గాలి వెలుతురు ఉన్నచోట చల్లని ప్రదేశాలలో ఉండాలి. ప్రత్యక్ష సూర్యకాంతి వేడి గాలుల బారిన పడకుండా నిరోధించుకోవాలి. ముఖ్యంగా చల్లటిగాలి లోపలికి రావడానికి కిటికీలను, తలుపులను తెరిచి ఉంచాలి. ఎవరైనా ఎప్పుడైనా అధిక వేడి సంబంధిత అనారోగ్యంతో బాధపడినట్లయితే తొందరగా స్థానిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని వైద్యాధికారితో చికిత్స తీసుకోవాలి.



ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న వైద్యసిబ్బంది(ఫైల్)

వడదెబ్బ, వేడి ఒత్తిడి యొక్క లక్షణాలు:

1. మైకం లేదా మూర్ఛ
2 .విపరీతమైన దాహం
3.వికారం లేదా వాంతులు
4.అసాధారణంగా ముదురు పసుపు రంగు మూత్ర విసర్జన తక్కువగా ఉండడం.
5 .తలనొప్పి
6 .వేగవంతమైన శ్వాస, హృదయ స్పందన ఇలాంటి వాటిలో సాధారణంగా వడదెబ్బ ఏర్పడినప్పుడు అయోమయం గందరగోళం, ఆందోళన, చిరాకు, ఎటాక్సియా, మూర్ఛ, కోమా లాంటివి రావడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది. వేడి ఎరుపు, పొడి చర్మం ఉంటుంది. శరీర ఉష్ణోగ్రత 104 ఫారం హిట్స్ ఉంటుంది. కండరాలు బలహీనంగా ఉండి తిమ్మిర్లు వస్తాయి. వికారం, వాంతులు కూడా రావడానికి అవకాశం ఉంటుంది. ఇలాంటి లక్షణాలున్న వారిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి చల్లని నీటితో శరీరాన్ని తుడవాలి. వ్యక్తికి వీలైనంత గాలి తగిలే విధంగా జాగ్రత్త వహించాలని ఇందల్ వాయి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సంతోష్ కుమార్ ప్రజలకు సూచిస్తున్నారు.

ప్రమాదవశాత్తు నివాసపు ఇల్లు దగ్ధం

- కాలిబూడిదైన నగదు, బంగారం
- బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం
- ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండలంలోని చంద్రాయన్‌పల్లి గ్రామంలో ఆదివారం ప్రమాద వశాత్తు నివాసపు గృహం దగ్ధమైన ఘటనలో నగదు బంగారం, నిత్యావసర వస్తువులు, బట్టలు తదితర వస్తువులు కాలిబుడిదైనట్లు స్థానికులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం చంద్రయాన్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ వాటర్ మెన్ గా పని చేస్తున్న బర్దిపూర్ గంగాధర్‌కు చెందిన నివాసపు గృహం లో ప్రమాద వశాత్తు మంటలు వ్యాపించి బీరువాలో తన భార్య కంటికి ఆపరేషన్ నిమిత్తం బయటి నుండి తెచ్చిన లక్ష రూపాయల నగదు, తులంన్నర బంగారం, నిత్యావసర వస్తువులు, బట్టలు కాలిపోయాయి. కుటుంబం కట్టుబట్టలతో సర్వం కోల్పోయి బతికి బయటపడ్డారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం..
ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి

చంద్రయాన్ పల్లి గ్రామంలో ఆదివారం ప్రమాద వశాత్తు నివాసపు గృహం దగ్ధమైన విషయం తెలుసుకుని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి గ్రామానికి వెళ్లి బాధితులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబానికి తనవంతుగా 15వేల రూపాయలు, నిత్యావసర వస్తువులు అందజేసి ఎన్నికలు అయిన వెంటనే ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతోష్ రెడ్డి, డైరెక్టర్లు గంగారెడ్డి, సిహెచ్ దాస్,తో పాటు తదితరులున్నారు.

ఎంపీపీ రమేష్ నాయక్ ఆర్థిక సహాయం, బియ్యం అందజేత

ప్రమాద వశాత్తు నివాసపు గృహం దగ్ధమైన బాధిత కుటుంబానికి ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్ తనవంతు సహాయంగా 5వేల రూపాయలు, క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఎస్టీల రిజర్వేషన్ అమలు.. కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఎస్టీల రిజర్వేషన్ అమలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రస్తుతం 10 శాతం ఉన్న ఎస్టీ రిజర్వేషన్ జనాభా ప్రాతిపదికన భవిష్యత్లో 12 శాతానికి పెంచే అవకాశం ఉందని కాంగ్రెస్ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా గిరిజన ఆదివాసీ చైర్మన్, మాజీ ఎంపీపీ కెతావత్ యాదగిరి, ఆల్ ఇండియా బంజారా సేవా సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తారాచంద్‌నాయక్ ఆధ్వర్యంలో డిచ్పల్లి మండలంలోని బర్ధిపూర్ శివారులోని బృందావన్ గార్డెన్‌ల్లో ఆదివారం నిర్వహించిన జిల్లా బంజారా గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో జీవన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్టీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం తాను చర్చించానని గుర్తు చేశారు. కేసీఆర్ నాన్చివేత ధోరణి వల్ల ఎస్టీ రిజర్వేషన్ అమలు 6 ఏళ్లు జాప్యం జరిగిందని విమర్శించారు. మునుగోడు ఉప ఎన్నిక సమయంలో బీఆర్ఎస్‌కు ఎస్టీలు దూరం అవుతారేమోననే భయంతో అప్పటి సీఎం కేసీఆర్ ఎస్టీ రిజర్వేషన్‌ను 6 నుంచి 10 శాతానికి పెంచుతామని ప్రకటించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజనుల మధ్య గ్రూపులు ఏర్పడేలా చేసి వారి ఐక్యతను దెబ్బతీశారని ఆరోపించారు. శనివారం తుక్కుగూడలో జరిగిన కాంగ్రెస్ సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తారని పేర్కొన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ల అమలు చేస్తామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే రాష్ట్రంలో కులగణన కోసం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందేనన్నారు. మహిళలకు ప్రస్తుతం అమలు చేస్తున్న 33 శాతం రిజర్వేషన్ ను 50 శాతానికి పెంచే ఆలోచన ఉందన్నారు.

ఎంఎస్పీలకు చట్టబద్ధత కల్పించడంలో బీజేపీ విఫలమైందని, కాంగ్రెస్ మాత్రం చట్టబద్ధత కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు. రుణమాఫీ చేస్తే రైతులు సోమరులవుతారని మోడీ చెబుతున్నారని, కార్పోరేట్ వ్యాపారులకు మాత్రం రూ. వేల కోట్లు మాఫీ చేసిందని గుర్తుచేశారు. ఇండియా కూటమి అధికారంలోకి రాగానే రూ.2లక్షలు ఏకకాలంలో రుణమాఫీ చేస్తుందన్నారు. బీజేపీ ఎంపీ అర్వింద్ జిల్లాకు ఏం చేశాడో.. ఏం చేస్తాడో చెప్పడం లేదని విమచచారు. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధిహామీని ప్రోత్సహించడంతో పాటు వ్యవసాయానికి అనుసంధానం చేస్తామని పేర్కొన్నారు. ఎరువులు, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు. గల్ఫ్ బాధిత కుటుంబాలు, బీడీ కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు ప్రత్యేక పాలసీ తీసుకొస్తామని తెలిపారు. ప్రశ్నించే గొంతుకగా పని చేస్తానని, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

జీవన్‌రెడ్డిని గెలిపించండి..

జీవన్‌రెడ్డిని ఎంపీగా బారీ మెజార్టీతో గెలిపించాలని బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ వల్లే కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదని విమర్శించారు.

పాత డిజైన్ ప్రకారమే మంచిప్ప రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తామని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి స్పష్టం చేశారు. తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు కూడా సీడీఎఫ్ నిధులు అధికంగా గిరిజన తండాలకు ఇచ్చానని తెలిపారు. జీపీలుగా ఏర్పడ్డ తండాల్లో జీపీ భవనాలు నిర్మిస్తామన్నారు. రూ.5కోట్లతో జిల్లా బంజారా భవన్ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. పోడు సమస్యలు పరిష్కరించి, గిరిజనులకు పోడు పట్టాలు ఇప్పిస్తామన్నారు.

జిల్లాలో మొదటి నుంచి ఎస్సీ, ఎస్టీలు కాంగ్రెస్ వెంటే ఉన్నారని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గిరిజనులకు భూములు ఇచ్చారని, రిజర్వేషన్ అమలు చేశారని గుర్తు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే వృధా అని, కాంగ్రెస్ కు ఓటు వేసి జీవన్రెడ్డిని గెలిపించాలని మండవ కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సహకార, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ గిరిజన చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్లు తాహెర్బిన్హుందాన్, ఈరవత్రి అనిల్, అన్వేష్రెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి కే.నాగేష్ రెడ్డి. మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి. కోరుట్ల ఇన్చార్జి నర్సింగ్రావు, పీసీసీ డెలిగేట్స్ గడుగు గంగాదర్, చంద్రశేఖర్ గౌడ్, ముప్ప గంగారెడ్డి, ఏబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు చంద్రునాయక్, నాయకులు బాల్రాజ్ నాయక్, ఎంపీపీ లత కన్నీరాం. చాంగుబాయి. శివాజీ నాయక్, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు, గిరిజనులు, బంజారాలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి

వన్నెల్ లిఫ్టు ఇరిగేషన్‌ను సందర్శించిన ఎమ్మెల్యేలు



లిఫ్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-ఆర్మూర్

నియోజకవర్గంలోని వన్నెల్ లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ముధోల్ రైతులతో కలిసి ఆదివారం సందర్శించారు. ముధోల్ నియోజకవర్గంలో నూతనంగా ఎత్తిపోతల లిఫ్టులు నిర్మాణం కాబోతున్నాయి.. వాటిని ఎలా వినియోగించుకోవాలి.. పనితీరు రైతుల పాత్ర తెలుసుకోవడానికి విచ్చేశారు. నీళ్ళు ఎలా వాడాలి .. పంటల కోసం ఏ సందర్భంలో వినియోగించుకోవాలి ఆయకట్టు రైతులు అందరూ ఎలా ఉంటే లబ్ధి చేకూరుతుంది. చిన్న పాటి మరమ్మత్తులకు డబ్బులు ఎలా ఇవ్వాలి. సభ్యత్వం ఎలా తీసుకోవాలి అని స్థానిక రైతులు ముధోల్ రైతులకు వివరించారు. అనంతరం గోదావరి ఒడ్డున గల శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లి కన్వీనర్ పాలెపురాజు, ఆబి గంగారాం, సురేందర్, తదితరులు పాల్గొన్నారు